పీపుల్స్ మార్చ్ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

సభకు తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

కడ్తాల్,మే 25 ప్రభాతవార్త : కాంగ్రెస్ సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా గురువారం జడ్చర్లలో నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభకు కడ్తాల్ మం డలం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. హిమాచల్‌ప్రదేశ్ ముఖ్య మంత్రి సుక్విందర్‌సింగ్ తొలిసారిగా పాల్గొన్న సభకు డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమన్‌గల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మ, మాజీ జడ్పీటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఉత్సాహంగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాహు ల్, రేవంత్, వంశికి అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం సభకు ప్రత్యేక వాహనాలలో తరలివెళ్లారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ,భీమా, బాల్‌రాం, దశరథ్, రమేష్, రాజు పాల్గొన్నారు.

సిఎం సమీక్షా సమావేశంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్

సమీక్షా సమావేశంలో పాల్గొన్న అమోయ్‌కుమార్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 25, ప్రభాతవార్త ఃఃః

నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన కార్పొరేటర్

అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

మూసాపేట, మే 25, ప్రభాతవార్త : 124 డివిజన్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ ఫేస్ 1 వాటర్ ట్యాంకర్ ఎదురుగా 20లక్షల రూపాయలతో అలాగే పాపమ్మబస్తీ నుండి చంద్రమ్మ కాలనీ వరకు 12.5లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వెంకటేష్, ఏఈ శ్రావణి, వర్క్‌ఇన్స్‌పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో టిడిపికి పూర్వ వైభవం తెస్తాం: ముప్పిడి గోపాల్

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను సన్మానిస్తున్న అధికారి ముప్పిడి గోపాల్ తదితరులు

అడ్డగుట్ట, మే 25 ప్రభాతవార్త: తెలంగాణ రా ష్ట్రంలో టిడిపిని మరింత బలోపేతం చేసి పూర్వ వైభవం తెచ్చేందుకు ఛాయశక్తుల కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి ముప్పిడి గోపాల్ పిలుపునిచ్చారు. టిడిపి రాష్ట్ర నూతన కార్యవర్గంలో మరో 28 మందికి చోటు కల్పించగా కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ముప్పిడి గోపాల్‌ను అధికార ప్రతినిధిగా నియమించినందుకు గురువారం ఆయనతో పాటు మరి కొంత మంది టిడిపి నాయకులు రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌కు శాలువకప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముప్పిడి గోపాల్ మాట్లాడుతూ కాసాని నేతృత్వంలో రాష్ట్రంలో టిడిపిని మరింత బలోపేతం చేసేందుకు సమిష్టిగా కృషి చేస్తామన్నారు.

కంటి చూపుతోనే ప్రపంచాన్ని చూడగలం

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, మే 25 ప్రభాతవార్త: కంటి చూపుతోనే ప్రపంచాన్ని చూడగలుగుతామని, నేత్రాలను జాగ్రత్తగా కాపాడుకోవాలని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కంటిచూపు లేకపోతే అంధకారంలో జీవితం గడపటం ఎంతో దుర్భరంగా ఉంటుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం డివిజన్‌లోని గౌడ హాస్టల్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

కేంద్రం ఉచిత విద్య, వైద్యం అందించాలని నేడు నిరాహార దీక్ష

సైఫాబాద్, మే 25 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షే మ పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలని, ఉచిత విద్య, వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ధర్నా చౌక్ వద్ద నిరాహార దీక్ష చేపడుతున్నామని సమాచార హక్కు పరిరక్షణ సమితి తెలిపింది. ఈ మేరకు గురువారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి జాతీయ ఛైర్మన్ డా. బొమ్మర బోయిన కేశవులు, కన్నెబోయిన ఉషారాణి మాట్లాడుతూ ఈ దీక్షా శిభిరంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు మహమూద్‌ఆలీ, జి.జగదీశ్వర్‌రెడ్డి, వి.శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, శాసన మండలి డిప్యూటి ఛైర్మన్ బండ ప్రకాశ్ తదితరులు పాల్గొంటారని చెప్పారు.

చెస్ క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం

శాట్స్ ఛైర్మన్ ఆంజనేయగౌడ్

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఛైర్మన్ ఆంజనేయగౌడ్, చంద్రమౌళి, నవీన్, నరేష్ తదితరులు

హైదరాబాద్, మే 25,ప్రభాతవార్త: మేధో వికాసానికి ,బుద్ధికుశలతకు దోహదం చేసే చదరంగం క్రీడాంశానికి తెలంగాణ ప్రభుత్వం "శాట్స్" ద్వారా ఎంతో ప్రోత్సాహం ఇస్తోందని శాట్స్ ఛైర్మన్ ఆంజనేయగౌడ్ అన్నారు. ఈమేరకు గురువారం తెలంగాణ చెస్ అసోసియేషన్, స్పోర్ట్ లోకల్ ఏరియా నెట్‌వర్క్ ఆధ్వర్యంలో జూలై 21నుంచి 25 వరకు హైదరాబాద్ లో నిర్వహించనున్న అంతర్జాతీయ ఫిడే చెస్ టోర్నమెంట్ వాల్‌పోస్టర్‌ను నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆంజనేయగౌడ్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రాష్ట్రంలో అన్ని రంగాల మాధిరిగానే గత దశాబ్ది కాలం నుంచి క్రీడారంగాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేశారని, చెస్ క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నార న్నారు. ఉప్పల ప్రవీణ్, నందిత వీర్లపల్లి లాంటి ఔత్సాహిక చెస్ క్రీడాకారులకు ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాలు అందించారని ఆయన గుర్తుచేశారు. వివిధ క్రీడా సంఘాలు నిర్వహించే టోర్నమెంట్ విజయవంతం కావడానికి శాట్స్ తరపున పూర్తిగా సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. చెస్ అసోసియేషన్ ప్రతినిధులు చంద్రమౌళి, నవీన్‌నాయక్, నరేష్ పాల్గొన్నారు.

జంట జలాశయాలను పరిరక్షించాలి

జలాశయాల సంరక్షణ, 111 జీవో రద్దు అంశాల సదస్సులో ప్రసంగిస్తున్న తెలంగాణ సోషల్ మీడియా ఫోరం అధ్యక్షుడు కర్ణకర్ దేశాయ్

కంటోన్మెంట్, మే 25 ప్రభాతవార్త: తెలంగాణ జలాశయాలను సంరక్షించేందుకు, జంట నగరాలను కాపాడేందుకు, 111 జీవోను రద్దు చేసేందుకు సంఘటితంగా ఉద్యమించాలని తెలంగాణ సోషల్ మీడియాఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కర్ణకర్ దేశాయ్, ప్రొఫెసర్లు పురుషోత్తం రెడ్డి, దొంతి నర్సింహ్మారెడ్డి, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరిలు పిలుపునిచ్చారు. గురువారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని గురుస్వామి హాల్‌లో నిర్వహించిన సదస్సుకు వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 111 జీవో పరిధిలోని 84 గ్రామాల్లో ప్రజా సంఘాలతో పర్యటించి శ్వేత పత్రాలను విడుదల చేయాలన్నారు. హుస్మాన్ సాగర్ జంట జలాశయాలను వరసత్వ సంపదగా గుర్తించాలన్నారు. జంట జలాశయాల పరివాహక ప్రాంతంలో బహుజన బతుకమ్మ ఉత్సవాలకు నాంది పలుకుతూ 84 గ్రామాల్లో నివాసం ఉంటున్న పేద, దళిత కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలన్నారు. పరివాహక ప్రాంతాల చుట్టుప్రక్కల ఉన్న భూములపై వినియోగ సర్వే చేయించాలన్నారు. 2016లో నిర్వహించిన సామాజిక సర్వే ఫలితాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జంట జలాశయాలు నీటి వనరులతో కూడిన చెరువును కాపాడేందుకు చర్యలు తీసుకొని వాటి సంరక్షణకు నిధులు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాధులు నాగుల శ్రీనివాస్‌యాదవ్, రచనా రెడ్డి, ఇంజనీరింగ్ పట్టభద్రుల సంఘం నేత పిట్ల నాగేశ్, మాజీ ఐఏఎస్‌అధికారి అఖునూరి మురళీ, సంఘం ప్రతినిధులు సురేందర్, రవి, అనురాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి రైల్వేస్టేషన్ పార్సల్‌యార్డ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి

నాంపల్లి, మే 25 ప్రభాతవార్త : నాంపల్లి జీఆర్‌పి పరిధిలోని నాంపల్లి రైల్వేస్టేషన్ పార్సిల్స్ స్టైడింగ్‌యార్డు వద్ద ఒక గుర్తుతెలియని వ్యక్తి బుధవారం సాయంత్రం మృతిచెందాడు. హైదరాబాద్ జీఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ ఆర్.శ్రీనివాసులు తెలిపిన వివరాల్లోకి వెళితే గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న గుర్తుతెలియని వ్యక్తి ఎండవేడిమికి తట్టుకోలేక మరణించి ఉంటాడని భావిస్తున్నారు. మృతుడి వయస్సు 40-45 సంవత్సరాలు, ఎత్తు 5.6అడుగులు, కోలముఖం. మెరూన్‌కలర్ గడులున్న ఫుల్‌షర్టు, కాఫీకలర్ డ్రాయర్, సిమెంట్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నారు. మృతదేహానికి పంచనామాచేసి పోస్టుమార్టం అనంతరం ప్రభుత్వ ఉస్మానియా ఆస్పత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే పూర్తి వివరాల కోసం జీఆర్‌పి నాంపల్లి రైల్వే పోలీసుస్టేషన్ నంబరు 040-23202238 లేదా హెడ్‌కానిస్టేబుల్ ఆర్.శ్రీనివాసులు మొబైల్ నంబరు 9848343544లో సంప్రదించవచ్చునని తెలిపారు.

111 జీవో రద్దుతో అభివృద్ధి కాదు.. విధ్వంసమే..

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ

హైదరాబాద్, మే 25,ప్రభాతవార్త: గండిపేట్ -హిమాయత్‌సాగర్ జంట జలాశయాల పరిరక్షణ కోసం అప్పటి ప్రభుత్వం తెచ్చిన జీవో 111 ఎత్తివేతతో అభివృద్ధి ఏమీ జరగడం లేదని కానీ విధ్వసం జరగుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ ఆరోపించారు అనంతరగిరి కొండల నుంచి రెండు సరస్సులకు నీరు వచ్చే సహజ వ్యవస్థను ప్రభుత్వం విచ్ఛిన్నం చేయడం తప్పా మరొకటి కాదని తెలిపారు. ఈమేరకు గురువారం కాచిగూడలోని ఓహోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమెమాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి తాగునీటి వనరులైన ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ సరస్సులను వాటి పరివాహన ప్రాంతాలను జీవో 111 రక్షిస్తుందని, ఈజీవో రద్దుతో వర్షాలు కురిసే సమయంలో భారీ నీరు పొంగి,హైదరాబాద్ నగరానికి వరదల ముప్పు ఏర్పడుతుందన్నారు. ఈజీవోను సమర్థిస్తూ 2000 సంవత్సరంలో సుప్రీంకోర్టు సూపర్ ఆర్డర్ ఇచ్చందని రాష్ట్ర ప్రభుత్వం దాన్ని ఎలా దిక్కరిస్తుందని ప్రశ్నించారు. ఇప్పటికే మూసి నది కాపాడలేని దుస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్న ఆమె అధికారపార్టీ నేతల అండతో భూఆక్రమణదారులు రెచ్చిపోయి పేదల నుంచి బలవం తంగా భూములను లాకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో 111 రద్దును తక్షణమే ఉపసంహరించుకోవాలని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని అలాగే కోర్టులో కూడా 111 జీవో రక్షణకై న్యాయ పోరాటం చేస్తామని కోట నీలిమ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సిఎం కప్-2023లో సత్తా చాటిన క్రీడాకారులకు అభినందనలు

సిఎం కప్-2023లో సత్తా చాటిన వాలీబాల్ క్రీడాకారులను అభినందించిన మేయర్ మహేందర్‌గౌడ్

నార్సింగి, మే 25 ప్రభాతవార్త : సరూర్ నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన సీ ఎంకప్ - 2023 లో సత్తా చాటిన బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ క్రీడాకారులు సత్తా చాటారు. వాలీబాల్ క్రీడలో జిల్లా స్థాయిలో తలబడిన క్రీడాకారులు ద్వితీయ స్థానంను కైవసం చేసుకొని నిర్వాహకులతో శభాష్ అనిపించుకున్నారు. కప్ సాధించి వచ్చిన క్రీడాకారులను గురువారం బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డిలు ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్య సాధనతోనే గెలుపు సాధ్యపడుతుందన్నారు. క్రీడాకారులు తమ సత్తాతో బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌కు జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకు వచ్చారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత సాధన చేసి రాష్ట్రస్థాయి పోటీలలో సైతం రాణించాలని, ఇందుకు మా కార్పొరేషన్ తరపున మీకు వాలీబాల్ ఆట సాధనకు అవసరమైన అన్ని రకాల సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హిందూ శ్మశానవాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభం

భూమిపూజా కార్యక్రమంలో స్థానికులతో ఎమ్మెల్యే కెపి వివేకానంద్

జీడిమెట్ల, మే25 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి వీనస్ రాక్స్పాట్స్, దేవేందర్‌నగర్‌లలో గురువారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రగతి యాత్రను చేపట్టి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవేందర్‌నగర్‌లో రూ.1.98కోట్లతో చేపడుతున్న నూతనంగా చేపడుతున్న హిందూ శ్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం మెరుగైన వసతుల కల్పనే లక్ష్యంగా బీఆర్ఎస్ ముందుకు సాగుతోందన్నారు. అభివృద్ధి పనుల్లో నిధులకు కొరత లేకుండా ప్రజా అవసరాలకు ప్రాధాన్యమిస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంజీవరావు, మాజీ కౌన్సిలర్ కిషన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు బాల్‌రాజ్,పాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్‌యాదవ్, హుస్సేన్, కమలాకర్, అబిద్, మసూద్, ఇబ్రహీం, తెలంగాణ సాయి, సాయిబాబా, మల్లేష్, సత్య నారాయణ, సంధ్యారెడ్డి, సుజాత, లక్ష్మణ్, వెంకటేష్, దిలీప్, నాగభూషణం పాల్గొన్నారు.

కరాటే కల్యాణిని మా సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తున్నాం

భారత యాదవ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్ యాదవ్

హైదరాబాద్, మే 25,ప్రభాతవార్త: మా అసోసియేషన్ నుంచి కరాటే కళ్యాణి యాదవ్‌ను భారత యాదవ సమితి తీవ్రంగా ఖండిస్తుందని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్ యాదవ్ అన్నారు. ఈమేరకు గురువారం మీడియాకు ఓప్రకటన విడుదల చేశారు. శ్రీకృష్ణుడి వేషధారణలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టొదన్నందుకు ఆమెను సస్పెండ్ చేయడం సమజసం కాదన్నారు. దీనిపై యాదవకులస్తుందరూ ఆమెకు అండగా ఉంటారని అసలు అది మా అసోసియేషన్‌హా లేక కమ్మ అసోసియేషన్ హా అని ప్రశ్నించారు. ఆమెపై సస్పెన్షన్ ఎత్తివేయకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారానికి కృషి: కార్పొరేటర్ జితేందర్‌నాథ్

బిటి రోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్

అల్వాల్, మే 25 ప్రభాతవార్త: దశాబ్దాలు కాలంగా పరిష్కారానికి నోచుకోలేని సమస్యలకు చెక్ పెడుతున్నామని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ తెలిపారు. లప్పం ఫ్యాక్టరీ నుంచి సాయి బృందావన్ కాలనీ, గోపాల్ నగర్ నుంచి ఐస్ ఫ్యాక్టరీ వరకు 1.98 లక్షలు రూపాయలు వ్యయం కాగల సిసి, బిటి రోడ్డు నిర్మాణ పనులు గురువారం ప్రారంభం అయిన నేపథ్యంలో కార్పొరేటర్ పరిశీలించారు. ఓల్డ్ అల్వాల్ మరియు మచ్చబొల్లారం నుంచి కొంపల్లి రోడ్డును అనుసాందానం చేయడం ద్వారా వాహనదారుల సంవత్సరాలు కల సాకారం కానున్నదని జితేందర్‌నాథ్ తెలిపారు. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఎనలేని కృషికి నిలువుటద్దంలా ఈ రోడ్డు నిలుస్తుందన్నారు. సుమారు 50 కాలనీలకు చెందిన ప్రజలకు ఈ రోడ్డు ద్వారా వెసులుబాటు కలుగుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఇ మహేష్ బిఆర్ఎస్ నేతలు శ్రీశైలం, శ్రావణ్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో కూడిన అభివృద్ధికి ప్రాధాన్యత

కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్

సిసి రోడ్డు వద్ద కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్

అల్వాల్, మే 25 ప్రభాతవార్త: నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ అభివృద్ధి పనులను పూర్తి చేయించాల్సిన బాధ్యత అధికారులుపై ఉందని వెంకటాపురం కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్ తెలిపారు. గురువారం డివిజన్ పరిధిలోని పాత వెంకటాపురంలో 30లక్షలు వ్యయంతో నిర్మాణంలో ఉన్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ప్రజా ధనంతో చేపట్టే అభివృద్ధి కల కాలం మన్నే విధంగా ఉండాలన్నారు. కాంట్రాక్టర్ నియమ నిబంధనలు పాలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఇఇ కార్తీక్, ఎఇ అరుణ్ బిఆర్ఎస్ నేతలు లోకేష్, కుట్టి, మోసిన్, లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

జీడిమెట్ల, మే 25 ప్రభాతవార్త: ఇంటి నుంచి బయటకు వెళ్లిన వివాహిత అదృశ్యమైన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చెరుకుపల్లి కాలనీకి చెందని మిట్ల ఐశ్వర్య(24) భర్త రాజేష్‌తో కలిసి నివాసం ఉంటుంది. ఈనెల 22న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిన ఐశ్వర్య అర్ధరాత్రి అవుతున్నా ఇ ంటికి తిరిగి రాలేదు. దీంతో కంగారు పడిన కుటుంబ సభ్యులు చుట్టు పక్కల, బంధువులు, స్నేహితుల ఇంటి వద్ద విచారించినా ఆచూకీ లభించకపోవడంతో గురువారం కుటుంబ సభ్యులు పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

అద్భుత గాయకుడు బాలకామేశ్వరరావు

చిక్కడపల్లి, మే 25 ప్రభాతవార్త: అద్భుత గాయకుడు బాలకామేశ్వరరావు అని ప్రముఖ కవి, రసమయి సంస్థ అధినేత, బాలబంధు డాక్టర్ ఎం.కె.రాము అన్నారు. కల్పన కళానికేతన్ అధినేత దొంతి జంగయ్యగౌడ్ ఆధ్వర్యంలో ప్రముఖ గాయకుడు బాలకామేశ్వరరావుకు అభినందన సత్కార కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాదీక్షితులు కళావేదికలో జరిగింది.

ఆధ్మాతికలోకంలో వివారింపజేసిన శాస్త్రీయ భక్తిభావన తరంగాలు

సన్మానం పొందిన కళాకారులతో ఓలేటి, ఉదయశంకర్

నాంపల్లి, మే 25 ప్రభాతవార్త : శ్రీలక్ష్మణాచారి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ మ్యూజిక్ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవి ద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామంది రంలో మూడురోజులపాటు సంస్థ 15వ వార్షికోత్సవ వేడుకలలో సంస్థ శిష్యులచే ప్రదర్శింపబడిన శాస్త్రీయ భక్తిభావన తరంగాలు విచ్చేసిన అశేష ప్రేక్షకులను భక్తిమార్గంలో పయనింపజేసి ఆధ్యాత్మిక లోకంలో విహరింపజేసి దిగ్విజయంగా ముగిసాయి. చివరిరోజు కార్యక్రమంలో భాగంగా సంస్థ విద్యార్థినీ విద్యార్థులు అనేక భక్తిరస కీర్తనలు, తిల్లానాలను వీనులవిందుగా గానం చేశారు. మహతిరాగవర్ణం, గమనశ్రమ తిల్లానా అంశాలు అశేష ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాయి. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభాకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం, గౌరవ అతిథులుగా ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర డైరెక్టర్ ఉదయశంకర్, ప్రముఖ నేపథ్య గాయకుడు (గానగంధర్వుడు డా. ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం కుమారుడు) ఎస్.ని.చరణ్, శశికళ, హిమబిందు పాల్గొని సంస్థ అధ్యాపకులు, విద్యార్థులు, శశికళ నేతృత్వంలో రూపొందిన సింధుభైరవి రాగవైభవం వీడియో సీడిని ఆవిష్కరించి శశికళ, హిమబిందులు చేస్తున్న అవిరళ కళాసేవను శ్లాఘించారు. చివరిగా వివిధ ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేసి ఎంతగానో అభినందించి శుభాశీస్సులందజేశారు.

ఎన్టీరామారావుకు భారతరత్న ప్రకటించాలి

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

మౌనదీక్ష చేస్తున్న టీడీపీ నేతలు

ధర్నాచౌక్, మే 25, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్‌టి రామారావుగారి శతజయంతి సందర్భంగా ఆయనకు భారత రత్న పురస్కారం అందచేయాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ గురువారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయం వద్ద నోటికి నల్ల గుడ్డలు కట్టుకుని మౌనదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ తెలుగు చలన చిత్ర పరిశ్రమకు ఎనలేని సేవలు అందించి, ముఖ్యమంత్రిగా, పేదలపక్షపాతిగా ఎన్నో సంక్షే మ పథకాలను అమలుచేసి, ప్రజల గుండెలలో నిలిచిపోయిన ఎన్టీఆర్‌కు భారత రత్న తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం రాజ్‌భవన్‌కు వెళ్లి ఈ అంశంపై వినతి పత్రం అందచేశారు. ఈ దీక్షా కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్య దర్శి పి.బాలరాజ్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి రవీంద్రాచారి, జివిజి నాయుడు, వల్లారపు శ్రీనివాస్, శ్రీనివాస్‌నాయుడు, ఎం.కే.బోసు, మహిళా నాయకులు షకీలారెడ్డి, సి.హెచ్ విజయశ్రీ, భవాని, మచర్ల ప్రతిభ, కనకదుర్గ పాల్గొన్నారు.

తలసానిపై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఒయులో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

ఒయులో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మదగ్ధం చేస్తున్న ఒయు జేఏసీ, టీఎస్‌జేఏసీ నాయకులు

తార్నాక, మే 25 ప్రభాతవార్త: బీసీలైన యాదవ సమాజాన్ని, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను అవమానపరిచేవిదంగా టీపీసీసీ అధ్యక్షుడు అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడటం సరైన పద్ధతి కాదని ఓ.యూ జేఏసీ నాయకులు, టీజేఏసీ నాయకులు ఆరోపించారు. ఇటీవల మంత్రి తలసానిని అవమానపరుస్తూ రేవంత్‌రెడ్డి మాటలను నిరసిస్తూ గురువారం ఓ.యూలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మదగ్ధం చేశారు. అనంతరం ఓ.యూ ఆర్ట్స్‌కాలేజ్ నుంచి ఎన్‌సీసీ గేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ఇందిరాపార్క్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జేఏసీ నాయకులు నక్క శ్రీశైలం యాదవ్, విద్యార్థి జేఏసీ వ్యవస్థాపకులు అశోక్ యాద్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధిచెబుతారన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు యావత్ యాదవ సమాజాన్ని అవమానపరిచేవిదంగా ఉన్నాయన్నారు. తక్షణమే ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన అగ్రకుల అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఓ.యూ విద్యార్థులను కించపరుస్తూ బీరు, బిర్యానికి పనిచేస్తారని రేవంత్‌రెడ్డి మాట్లాడి అవమానపరిచారని గుర్తు చేశారు. ఇప్పటికైనా తన వైకరిని రేవంత్‌రెడ్డి మార్చుకొని తలసానిపై చేసిన వ్యాఖ్యలను వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి స్వామి, కావటి సతీష్ యాదవ్, చిరంజీవి యాదవ్, శేర్‌రమణ, రవీందర్, విద్యార్థి నాయకులు రెమడాల శ్రీకాంత్, శరత్ యాదవ్, శ్రవణ్ యాదవ్, శివయాదవ్, గణేష్ యాదవ్, ప్రకాష్, మల్లేష్, వీరేష్, నాగారం ప్రశాంత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు నామకరణం చేయాలి

రాష్ట్రపతి ద్రౌపతిముర్ముచే ప్రారంభించాలి: టి.పద్మారావు డిమాండ్

సైఫాబాద్, మే 25 ప్రభాతవార్త: న్యూఢిల్లీలో నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనానికి రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ పేరు నామకరణ చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ప్రధానికి ఒక వినతి పత్రాన్ని పంపించడం జరిగిందని యువజన సంఘం జాతీయ ప్రధాన సలహాదారు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా కో-ఆర్డినేటర్ టి.పద్మారావు తెలిపారు. పార్లమెంట్ భవనం నిర్మాణం ప్రారంభమైననాటి నుంచి నేటి వరకు దేశంలోని ఎస్సీ,

విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ కోఆర్డినేటర్ అండేకర్ యాదిలాల్

టీడీపీ మహానాడుకు తరలిరండి

ఆమనగల్లు, మే25, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడును విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని టీడీపీ కల్వకుర్తి నియోజక వర్గ కోఆర్డినేటర్, ప్రముఖ న్యాయవాది అండేకర్ యాదిలాల్ కోరారు. మే27, 28 తేదీలలో ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రీలో మహానాడు కార్యక్రమం కొనసాగుతుందని ఆయన అన్నారు. ఆమనగల్లు పట్టణంలో గురువారం స్థానిక విలేకరులతో యాదిలాల్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పార్టీ టీడీపీకి ప్రజాధరణ మెండుగా ఉందని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో టీడీపీ బలంగా ఉందని, రాబోవు ఎన్నికలకు మహానాడు ప్రేరణగా నిలుస్తుందని చెప్పారు. కల్వకుర్తి నియోజకవర్గంతోపాటు జిల్లా నలుమూలల నుండి పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున రాజమండ్రికి తరలివచ్చి మహానాడును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కాలె మల్లయ్య, చలిచీమల పెంటయ్య తదితరులు ఉన్నారు.

పేద కుటుంబానికి ఇల్లు నిర్మించిన మేదర సంఘం

గృహ ప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర, జిల్లా సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు

మొయినాబాద్, మే 25. ప్రభాతవార్త : మొయినాబాద్ మండలం చిలుకూరు గ్రామంలో పుట్ట మమతరాజు ఇల్లు గత నెలలో అగ్నిప్రమాదానికి అహుతై నిలువ నీడ లేని దయనీయ సంఘటన చోటుచేసుకోగా వారిని మేదర కుల సంఘం ఆదుకుని ఆర్థిక సహాయం అందజేసి అదే స్థలంలో నూతన ఇంటిని నిర్మించి గురువారంగృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఇందూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఇందూరి చెన్నయ్య, కోశాధికారి యలమల యాదగిరి, ప్రచార కార్యదర్శి నోముల మహావీర్ ఆధ్వర్యంలో జరిగిన గృహ ప్రవేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంఘం అధ్యక్షులు జొ ర్రీగల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్, కోశాధికారి పాతకోటి ఉమ, ప్రచార కార్యదర్శి ప్యారసాని రమాకాంత్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. గత నెల 5న ఆకస్మాత్తుగా విద్యుదాఘాతానికి గురై ఇల్లుతో పాటు ఇంట్లో ఉన్న ఆహార ధాన్యాలు, వంట సామాగ్రి, తినుబండారాలు, దుస్తులు, గృహోపకరణ వస్తువులు, చాటలు, జల్లెండ్లు, బుట్టలు అల్లుకుని జీవనం సాగిస్తున్న కులవృత్తి పని సామాగ్రి మొత్తం నిమిషాల్లో కాలి బూడిదైన విషాద సంఘటన తెలుసుకుని సానుభూతి తెలిపి విచారం వ్యక్తం చేశారు. నివాసించేందుకు గూడు లేని దీన స్థితి ఏర్పడిన విషయాన్ని తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా మేదర సంఘం ప్రతినిధులు హుటాహుటిన సంఘటన స్థలికి చేరుకుని ఆపదకు గురైన పేద కుటుంబాన్ని పరామర్శించి ఆదుకునే ప్రయత్నం చేపట్టి 80మంది కుల సంఘం దాతల నుండి ఇంటి నిర్మాణానికి కావల్సిన ఆర్థిక సహాయం విరాళాలు ఇప్పించి జిల్లా కార్యవర్గాన్ని రాష్ట్ర సంఘం అధ్యక్షులు జొర్రీగల శ్రీనివాస్, రాష్ట్ర సంఘం ప్రతినిధులు అభినందించారు. ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేందుకు ఆలస్యం జరిగి బాధిత కుటుంబం రోడ్డుపై ఉంటూ ఇబ్బంది పడవద్దని మానవతా దృక్పథంతో స్పందించినందుకు రాష్ట్ర సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా మేదర సంఘం ప్రధాన కార్యదర్శి ఇందూరి చెన్నయ్య, కోశాధికారి యలమల యాదగిరి, ప్రచార కార్యదర్శి నోముల మహావీర్, న్యాయవాధి నాగరాజు, జిల్లా ముఖ్య సలహాదారు టి.యాదయ్య, జిల్లా యువజన సంఘం ప్రచార కార్యదర్శి ప్యారసాని రవి, మొయినాబాద్ మండల అధ్యక్షులు ఎల్లయ్య, నాయకులు కనకరాజు, షాబాద్ అధ్యక్షులు బిక్షపతి, రాజేంద్రనగర్ కుర్మంతు, శ్రీశైలం, రాజశేఖర్, వివిధ మండలాల మేదర సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహాసభలను విజయవంతం : చేయాలి ఎమ్మార్పీఎస్ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

షాద్‌నగర్, హైదరాబాద్, మే 25, (ప్రభాతవార్త) : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంట్ వెంటనే చట్టబద్ధత కల్పించాలని వచ్చే నెల 9న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని, ఆ మహాసభలకు అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ఈ మేరకు షాద్‌నగర్ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సుప్రీంకోర్టు 2004లో రద్దు చేసిన నాటి నుంచి విద్యా, ఉద్యోగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని, తెలంగాణరాష్ట్రంలో జనాభా ప్రతిపాదికనన మాదిగలకు 12శాతం విద్యా ఉద్యోగ అవకాశాలు రావాలని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జులై నెలలో లక్షలాది మంది మాదిగలతో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే నెల 9న జరిగే జిల్లా మహాసభలకు భారీ స్థాయిలో మాదిగ ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎంఎస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ నర్సింహ్మా, సీనియర్ నాయకులు శంకర్‌రావు, టైగర్ రాజు, కృష్ణ, రత్నం, అనంతయ్య, శ్రీకాంత్, శ్రవణ్, పాండు పాల్గొన్నారు.

ప్రజలకు సరైన సమాచారాన్ని చేరవేయడంలో మీడియాది కీలకపాత్ర : అదనపు కలెక్టర్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : ప్రజలకు సరైన సమాచారాన్ని చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ప్రభుత్వ పథకాలు, విధానాలపై మీడియా వర్క్ షాప్ 'వార్తాలాప్‌ను' నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా అవ గాహనను పెంపొందించే ఔట్ రీచ్ యాక్టివిటీ ప్రోగ్రాంలో భాగంగా ప్రెస్ ఇన్ ఫర్మేషన్ బ్యూరో(పిఐబి) హైదారాబాద్ అధ్వర్యంలో ప్రాంతీయ మీడియా వర్క్‌షాప్ వర్తాలాప్‌ను పిఐబి అదనపు డైరెక్టర జనరల్ శృతి పాటిల్, జాయింట్ డైరెక్టర్ వి. బాలకృష్ణలతో కలిసి అయన వర్క్‌షాప్ ను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలను జర్నలిస్టులు సానుకూల సందేశాలను ప్రచారంచేసి వాటి నుంచి ప్రజలు ప్రయోజనం పొందేలా చూడాలన్నారు.

అప్పటి గురువులతో పూర్వవిద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

షాద్‌నగర్, హైదరాబాద్, మే 25, (ప్రభాతవార్త) : చిన్న నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ 25 సంవత్సరాల తరువాత సర్దార్‌నగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల 1998-99 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు గురువారం షాద్‌నగర్ పట్టణం లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మెళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నెర్పించిన ఉపాధ్యాయులను వారు ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... దాదాపు 25 సంవత్సరాల తరువాత మళ్లీ ఇలా అందరం ఒక్కచోట కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, అప్పటి జ్ఞాపకాలు, ఆ అల్లరి మళ్లీ తమ మదిలో మెదులుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థి దశలో చేసిన చేసిన అల్లరి ఎప్పటికీ మరిచిపోలేమని ప్రస్తుతం చాలా మంది ఉన్నతమైన స్థానంలో స్థిరపడ్డారని వారు తెలిపారు. అదేవిధంగా గురువులను సన్మానించడం చాలా సంతోషంగా ఉందని, ఇక మీదట రాబోయే రోజుల్లో అందరం కలిసి మెలిసి ఒక్కరికి ఒకరం చేదోడువాదోడుగా ఉండేలా పలు నిర్ణయాలు తీసుకున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వారి కుటుంబసభ్యులు, అప్పటి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ బాధితులకు పట్టాలివ్వాలి: జగదీష్‌రావు

యాచారం, మే 25 ప్రభాతవార్త : పోడు భూములకు పట్టాలిస్తున్నట్లు ప్రకటించినే తెలంగాణ ప్రభుత్వం అసైన్డ్ భూములున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోరే జగదీష్‌రావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ పోడు భూములు సరే కానీ అసైన్డ్ భూముల సంగతేమిటని ప్రశ్నించారు. కెసిఆర్ సర్కార్‌కు అసైన్డ్ భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న వారంతా రైతులు కాదా అని నిలదీశారు. మండలం లోని చాలా కుటుంబాలు అసైన్డ్ భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. తాతల కాలం నుండి సాగు చేసుకుంటున్న రైతులకు ఎలాంటి హక్కు లేదా అని ప్రశ్నించారు. మండలంలో ఫార్మా పేరుతో కెసిఆర్ సర్కార్ విలువైన భూములను అమ్ముకుని ఖజానా నింపుకుంటున్నట్లు ఆరోపించారు. మండలంలో పేద రైతులు ఏళ్ల తరబడి పట్టాల కోసం ఎదురు చూస్తున్నారని, ఈ విషయంపై ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టిసారించాలని ఆయన కోరారు.

మంతన్‌గౌరెల్లి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి : ఎంపిటిసి

అధ్వాన్నంగా మారిన రోడ్డును పరిశీలిస్తున్న జ్యోతి అరవింద్‌నాయక్

యాచారం, మే 25 ప్రభాతవార్త : మండల పరిధిలోని మంతన్‌గౌరెల్లి రోడ్డు మొత్తం ప్రమాదకరంగా తయారై వాహనదారులకు శాపంగా మారింది. రోడ్డు సమస్యను పరిష్కరించాలని గతంలో ఎంపిటిసి కొర్ర జ్యోతి అరవింద్‌నాయక్ ఆర్‌అండ్‌బి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ విషయంపై సంబంధిత అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. బుధవారం రాత్రి రోడ్డు మీద ఉన్న గుంతలు కనిపించకపోవడంతో ద్విచక్రవాహనం అదుపు తప్పి ప్రమాదానికి గురై ఇద్దరు వ్యక్తులు గాయపడి హైద్రాబాద్ ఆరెంజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి వారిని పరామర్శించారు. ఇలాంటి ప్రమాదాలను అరికట్టేందుకు తక్షణమే ఆర్‌అండ్‌బి అధికారులు, ప్రభుత్వం స్పందించి రోడ్డు మీద గుంతలను వెంటనే పూడ్చాలన్నారు. మాల్ నుండి మంతన్‌గౌరెల్లి వరకు డబుల్ రోడ్డును వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. రహదారిపై ఉన్న కల్వర్టు నిర్మాణాన్ని వెడల్పు చేయాలన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలి: ఎంపీడీవో

యాచారం, మే 25 ప్రభాతవార్త : భారతీయ స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ చిలుకూరు వారి ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్, మగ్గం వర్క్ నేర్పించడంలో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29వ తేదీలోగా ఆసక్తి గల మహిళలు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెంది 19-45 సంవత్సరాలలోపు వారు శిక్షణకు ధరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. నెల రోజుల పాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు ఎస్ఎస్సి మెమో, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, నాలుగు పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, బ్యాంకు అకౌంట్ పాస్‌బుక్ జీరాక్స్ ప్రతులను సమర్పించాలన్నారు. ఉచిత శిక్షణతో పాటు ఉచిత హాస్టల్ వసతి, భోజన సౌకర్యం, యూనిఫామ్ టూల్ కిట్స్ ఉచితంగా అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. వివరాలకు 86390 79122, 79819511 67, 90007 78300 నెంబర్లను సంప్రదించాలన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్యసమావేశం

ఘట్‌కేసర్, మే 25, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ వై.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపుహాలులో ఉదయం 11 గంటలకు ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశంలో ఎజెండాలోని అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో మండల సభకు హాజరు కావాలని ఎంపిడిఓ కోరారు.

కుక్కల బెడదపై కార్యదర్శికి వినోద్ ఫిర్యాదు

ఘట్‌కేసర్, మే 25, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ పరిధిలోని వీకర్‌సెక్షన్ కాలనీలో కుక్కల సమస్యపై మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్ గురువారం చౌదరిగూడ గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. పేదప్రజలు నివసించే ఈకాలనీలో 30 నుంచి 40 దాకా కుక్కలు ఉన్నాయని ప్రతిరోజు కుక్కల బెడదతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. చిన్న పిల్లల వెంట పడి కరచి గాయాలపాలు చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవలే ఇద్దరి పిల్లలు కుక్కల బారిన పడ్డారని తెలిపారు. కాలనీలో వీధికుక్కల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని వినోద్‌కుమార్ కార్యదర్శిని కోరారు.

రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీకి దరఖాస్తు చేసుకోవాలి

ఘట్‌కేసర్, మే 25, ప్రభాతవార్త: రాజీవ్‌గాంధీ యూత్ ఆలైన్‌లైన్ క్విజ్‌పోటీల కోసం ఆసక్తి కల్గిన యువతీ, యువకులు, విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని ఎన్ఎస్‌యుఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మామిండ్ల రాహుల్‌యాదవ్ తెలిపారు. ఘట్‌కేసర్‌లో గురువారం మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు నానావత్ శివాజీనాయక్ ఆధ్వర్యంలో క్విజ్‌పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించి పలు కళాశాలలో విద్యార్థులకు క్విజ్‌పోటీలపై అవగాహన కల్పించారు. 7661899899 నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇచ్చిన వెంటనే రిజిస్ట్రేషన్ వెబ్ లింక్‌తో కూడిన ఒక ఎస్ఎంఎస్ పొందుతారని ఆలింకుద్వారా వివరాలను జూన్ 17వ తేదీలోగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రథమ, బహుమతి కింద ల్యాప్‌ట్యాప్, ద్వితీయ బహుమతి కింద స్మార్ట్‌ఫోన్, తృతాయ బహుమతి కింద టాబ్లెట్‌తొ పాటు ప్రతి నియోజకవర్గంలో 40 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఎమైనా సందేహాలు ఉంటే ఫోన్ 8142903456కు సంప్రదించాలని తెలిపారు. నాయకులు రాకేశ్, శ్రీధర్, సాయిచరణ్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రాహుల్‌యాదవ్, మండల అధ్యక్షులు శివాజీనాయక్

పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు తరలివెళుతున్న కాంగ్రెస్ నాయకులు.

పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు తరలి వెళ్లిన వీర్లపల్లి సైన్యం

షాద్‌నగర్, హైదరాబాద్, మే 25, (ప్రభాతవార్త) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలాంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర గురువారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గ కేంద్రానికి చేరుకుంది. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నేటితో 850 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసుకోవడంతో జడ్చర్లలో బారీ సభను ఏర్పాటు చేశారు. దీంతో సభను విజయవంతం చేయడానికి షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ తన సైన్యంతో భారీగా తరలి వెళ్లారు. షాద్‌నగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాయలం ఆవరణ నుంచి సుమారు 150 వాహనాల్లో వేలాది మంది కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి వీర్లపల్లి శంకర్ బయలుదేరారు. అంతకుముందు స్థానిక మీడియాతో ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలపై ప్రజలు విరక్తి చెందారని, కర్ణాటక మాదిరిగానే తెలంగాణలో సహితం ప్రజలు కాంగ్రెస్ పార్టీ రావాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీరు, నిధులు, నియమాకాలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి చేపట్టాల్సిన ప్రజాప్రతినిధులు స్వలాభంకోసం పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 850 కిలోమీటర్లు పూర్తి చేసుకొని దిగ్విజయంగా కొనసాగుతుందని, అడుగడుగున ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన అన్నారు. పాదయాత్రలో ఎంతో మంది మహిళలు విద్యార్థులు, రైతులు తమ గోడును తెలుపుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం అధిక ధరాలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆయన మండి పడ్డారు. రాబోయే రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలే తగిన బుద్ధి చెప్పి, కాంగ్రెస్‌కు పట్టం కడుతారని వీర్లపల్లి శంకర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ సభ్యులు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, కార్మిక నాయకుడు రఘు, నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

శామీర్‌పేట పెద్ద చెరువులో యువకుడు గల్లంతు..?

- బాధితుల ఫిర్యాదు మేరకు ముందుగా మిస్సింగ్ కేసు నమోదు చేసిన శామీర్‌పేట పోలీసులు

శామీర్‌పేట, మే 25, ప్రభాతవార్త

శామీర్‌పేట పెద్ద చెరువులో ఓ యువకుడు గల్లంతు అయినట్లు సమాచారం. గురువారం సాయంత్రం బాధితుల ఫిర్యాదు మేరకు యువకుడు కనిపించటం లేదని శామీర్‌పేట పోలీసులు మిస్సింగ్ కేసును నమోదు చేశారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం నగరంలోని చిలకలగూడ కింది బస్తీకి చెందిన ఖాజాబి, చాంద్‌ఖాన్‌లకు ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. అయితే కుమారుడు అమీర్‌ఖాన్ (22) పాన్‌షాపు ఉన్నట్లు తెలిపారు. అయితే ఆ కుటుంబసభ్యులతో కలిసి గురువారం మధ్యాహ్నం 2.30గంటలకు కౌకూరు దర్గాకు వెళ్దామని ఇంటి నుంచి బయలు దేరినట్లు తెలిపారు. అయితే మా కుమారుడు అమీర్‌ఖాన్ ముందుగా శామీర్‌పేట పెద్ద చెరువుకు వెళ్లి తరువాత కౌకూరు దర్గాకు వెళ్దామని అనటంతో 3.45గంటల సమయంలో శామీర్‌పేట పెద్ద చెరువుకు వచ్చినట్లు తెలిపారు. చెరువు ప్రాంగణంలో ఉన్న బంగారు తెలంగాణ బోర్డు వద్ద అందరం ఉండగ, నా కుమారుడు అమీర్‌ఖాన్ కొంచెం ముందుకు వెళ్లి చెరువునీటి వద్దకు వెళ్లినట్లు తెలిపారు. ఆ తరువాత కొంత సేపటికి కూడ తిరిగి రాకపోవటంతో తాను ముందుకు వెళ్లి చూడగ నా కుమారుడు కనిపించటం లేదని తల్లి ఖాజాబి భయాందోళనకు గురైనట్లు, చుట్టు పక్కల ఎక్కడ చూసినా నాకుమారుడు అమీర్‌ఖాన్ కనిపించటం లేదని అన్నారు. అయితే వెంటనే స్థానికులకు, శామీర్‌పేట పోలీసులకు సమాచారం అందించటంతో చెరువు ప్రాంగణంకు విచ్చేసిన పోలీసులు, స్థానికులు అంతట పరిశీలించినా ఎక్కడ కనిపించటం లేదని, నీటిలో మునిగి ఉంటారని అనుమానంను వ్యక్తం చేశారు. దీంతో ముందుగా అమీర్‌ఖాన్ కనిపించటం లేదని మిస్సింగ్ కేసును పోలీసులు నమోదు చేశారు. అయితే శామీ ర్‌పేట పెద్ద చెరువులో పడి ఉండవచ్చని పలువురు అనుమానం మాత్రం వ్యక్తం చేస్తున్నారు. చెరువు నీటిలో శివారులో వెతికినా కనిపించకపోవటంతో బాధితుల తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు ముందుగా మిస్సింగ్ కేసును నమోదు చేశారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చెరువు కోసం అని కుటుంబ సభ్యులు అందరు కలిసి రాగ కుమారుడు ఒక్కడు కనిపించ కపోవటంతో తల్లి, కుటుంబ సభ్యులను ఈ సంఘటన కలవరపర్చింది. గురువారం సాయంత్రం వరకు చూసి రాత్రి కావస్తుండటంతో ఇక శుక్రవారం ఉదయం చెరువులో చూసే వెతికే అవకాశాలు ఉన్నట్లు చెప్పవచ్చు. శామీర్‌పేట పెద్ద చెరువులోనే ఆ యువకుడు గల్లంతు అయి ఉంటారని పలువురు భావిస్తున్నారు.

రైస్ మిల్లర్ల లక్ష్యం మేరకు ధాన్యాన్ని సేకరించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

వికారాబాద్, మే 25, ప్రభాతవార్త ః రైస్ మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని తప్పనిసరిగా దించుకునేవిధంగా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. గురువారం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా వరి ధాన్యం సేకరణ, రవాణా, అన్ లోడింగ్ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 13 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే సేకరించడం జరిగిందని, ధాన్యం సేకరణ ప్రణాళిక బద్ధంగా చేపట్టి పూర్తి చేయాలన్నారు. మిల్లర్లు లారీలలో వచ్చిన దాన్యం లోడ్‌లను వెంటనే అన్‌లోడ్ చేసే విధంగా తహసీల్దారులు పర్యవేక్షించుకోవాలన్నారు. రైస్ మిల్లుల వద్ద అవసరం మేరకు హమాలీలను సమకూర్చుకోవాలని, ధాన్యం నిల్వల కోసం ఇంటర్మీడియట్ గోదాములను గుర్తించి అక్కడికి తరలించే ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలనుండి ధాన్యాన్ని తరలించేందుకు అవసరమైతే డీసీఎం లు, ట్రాక్టర్లను వినియోగించుకోవాలన్నారు. రాబోవు 10 రోజులు ధాన్యం సేకరణ చాలా కీలకమని, ఏజెన్సీలన్నీ కేటాయించిన లక్ష్యం మేరకు రోజు వారిగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. వర్షాల వల్ల ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు వెంటనే అవసరమైన టార్పాలిన్లను జిల్లా మార్కెటింగ్ అధికారుల నుండి సేకరించుకోవాలని సూచించారు. అవసరమైన ప్యాడి క్లీనర్లు, తూకం యంత్రాలు కొనుగోలు కేంద్రాల వద్ద సమకూర్చు కోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణ పనులను గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పురసరఫరాల శాఖ అధికారి రాజేశ్వర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, డీఆర్‌డీఓ కృష్ణన్, మార్కెటింగ్ శాఖ అధికారి సారంగపాని, తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను బూత్‌స్థాయిలో ప్రచారం చేయాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి

హుస్నాబాద్, మే 25, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ పథకాలను బూత్ స్థాయిలో ప్రచారం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం హుస్నా బాద్ పట్టణంలోని క్యాస ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈనెల 30 నుంచి జూన్ 30 వరకు నిర్వహించే మహా జన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రాబోయేఎన్నికలో రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకరావడానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో నిరంకుశ పాలనకు చరమ గీతం పాడాలన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు వచ్చితీరుతుందన్నారు. కార్యక్రమం లో నాయకులు గంగాడి మోహన్‌రెడ్డి, బురుగు సురేష్, నరేష్, రోశయ్య, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, బొమ్మ శ్రీరాంచక్రవర్తి, శ్రీనివాస్, బత్తుల శంకర్‌బాబు, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

కేతకి ఆలయంలో నాగేందర్ పూజలు

ఝరాసంగం, మే 25, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని రాష్ట్ర ఇరిగేషన్ ఇంజనీరింగ్ చీఫ్ నాగేందర్ గురువారం దర్శించుకున్నారు. నాగేందర్‌ను అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంల

మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల్

సదాశివపేట, మే 25, ప్రభాతవార్త: ఉచితంగా నిర్వహించే వైద్య శిబిరాలను నిర్మాణరంగ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ అన్నారు. పట్టణంలోని తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని చింత గోపాల్ ప్రారంభించి ప్రసంగించారు. శిబిరంలో కార్మికులకు హైదరాబాద్ నుంచి చేరుకున్న వైద్యులు పరీక్షలుచేసి చికిత్సలు అందచేశారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ వెంకట్, అనిల్ కుమార్, లాలప్ప, చంద్రశేఖర్, రాఘుపతి, ఈశ్వర్, ఆనందం, పద్మ, భూదేవి, నర్సమ్మ, ఖాజబీ, నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే

విద్యార్థులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కంగ్టి, మే 25, ప్రభాతవార్త: మండలంలోని టిటిడబ్లుయుఆర్‌జెసి పాఠశాలలో 10వ తరగతిలో విద్యను అందుకుని పరీక్షలు రాసి 10 జిపిఏ సాధించిన విద్యార్థులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సత్కరించి అభినందించారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగల్‌గిద్దలో ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన

విగ్రహ ప్రతిష్టాపన పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తదితరులు

నాగల్‌గిద్ద, మే 25, ప్రభాతవార్త: మండల కేంద్రంలో గురువారం శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్,గాయత్రిదేవి విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విఠల్‌రావు పాటిల్, జుజాల్‌పూర్ గ్రామ సర్పంచ్ జైపాల్‌రెడ్డి, విశ్వకర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రూ. 40 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

సిసి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, మే 25, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయనగర్ కాలనీ రోడ్డు నెంబర్ 4, 5లలో రూ. 40 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు గురువారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ భూమిపూజ నిర్వహించి జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ కాలనీల్లోని ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగితెలుసుకున్నారు.అనంతరం బూరుగడ్డ పుష్పనగేష్ మాట్లాడుతూ సిసి రోడ్డు పనులు పూర్తయితే కాలనీవాసుల కష్టాలు దూరం అవుతాయన్నారు. కాకతీయనగర్ పార్కు నుంచి మీ సేవా, మారుతి హాస్పిటల్‌కు వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారయిందని, ప్రయాణానికి సంకటంగా మారిందని, త్వరలో కొత్త రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కాలనీల్లో డ్రైనేజీ సమస్యలు సైతం ఉన్నాయని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తేగా డ్రైనేజీల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జల మండలి అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సంజీవరెడ్డి, సరేంద్రబాబు, సుధాకర్‌రెడ్డి, సిఎం మల్లేష్, సత్యనారాయణ, ఉమశంకర్‌రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

బీరప్పస్వామి జాతరలో పాల్గొన్న ప్రముఖులు

మనూర్, మే 25, ప్రభాతవార్త: మండలంలోని ఎల్గోయి గ్రామంలో కొనసాగుతున్న బీరప్పస్వామి జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన పూజలకు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకందారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపుమల్‌శెట్టి, జిల్లా గౌరవ అధ్యక్షుడు కృష్ణయ్య మాస్టరు, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందయాదవ్, మండల ఉపాధ్యక్షులు దూలప్ప పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర ఉత్సవాలకు హాజరైన ప్రముఖులకు ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బీరుగొండ, విఠల్‌గొండ, రామ్ గొండ, నర్సిగొండ, మాణిక్‌గొండ, విఠల్ మల్లేశ్, ఆంజనేయులు, మొగులప్ప, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

రైతులకు బకాయి బిల్లులు అందేలా చూడండి : ఎమ్మెల్యే

జహీరాబాద్, మే 25, ప్రభాతవార్త: మండలంలోని ట్రెడెంట్ చక్కర కర్మాగారానికి చెరుకు తోలిన రైతులకు చెల్లించాల్సిన బిల్లులను వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు రాష్ట్ర కేన్ కమిషనర్ భద్రం మల్లోత్‌కు సూచించారు. గురువారం హైద్రాబాద్‌లో ఎమ్మెల్యే కమిషనర్‌కు సకాలంలో బిల్లులు అందక రైతులు పడుతున్న పాట్లను వివరించారు. కర్మాగారానికి రైతులు చెరుకును తోలి 6 మాసాలు కావస్తున్నా పూర్తిస్థాయిలో బిల్లులు అందుకోలేక రైతులు అవస్థలు పడుతున్నట్లు వివరించారు. రైతులకు చెల్లించాల్సిన 13 కోట్ల చెరుకు బకాయి బిల్లులు వెంటనే రైతులకు అందేలా చూడాలని కమీషనర్‌కు వివరించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, న్యాయవాది పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కేన్ కమిషనర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : మాజీ ఎమ్మెల్యే

సదాశివపేట, మే 25, ప్రభాతవార్త: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుబు చింత ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని నంది కంది గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో జనుములు, పచ్చిరొట్టె విత్తనాలను 60 శాతం సబ్సిడీపై అందచేసే కార్యక్రమానికి చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు విత్తనాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 కిలోల విత్తనాల బస్తాను 842 రూపాయల 70 పైసలకు అందచేసినట్లు పేర్కొన్నారు. పంటల సాగుకు రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. అంతకుముందు చింత ప్రభాకర్‌ను సొసైటీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. సొసైటీ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని గ్రామ సర్పంచ్ కుందన రాజు వినతిచేయగా చింత ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుందన రాజు, ఎంపిపి అధ్యక్షులు తొంట యాదమ్మ కిష్టయ్య, ఎంపిటిసి సభ్యులు సునీత సుధాకర్, రైతు బంధు అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, మాజీ చైర్మన్ గడీల సుధీర్‌రెడ్డి, సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, ఆరూర్ ఎంపిటిసి సభ్యులు ల్లం లలిత, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మునిగే నవీన్ కుమార్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, సర్పంచ్‌లు లక్ష్మారెడ్డి, సలావుద్దీన్, సిద్దన్న, నరేష్‌గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు పేట శ్రీనివాస్ రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు రాము, కిసాన్ సంఘం నాయకులు నరసింహారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్, చోటుమియా, సర్వేశ్వర్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు జనుము విత్తనాలను అందచేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

ట్రైడెంట్ కర్మాగారంతో ప్రభుత్వం కుమ్మక్కు

-టిపిసిసి నేత నరోత్తం ఆరోపణ

మాట్లాడుతున్న నరోత్తం

జహీరాబాద్, మే 25, ప్రభాతవార్త: ట్రెడెంట్ చక్కర కర్మాగార యాజమాన్యంతో రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కయిందని టిపిసిసి నేత వై నరోత్తం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నరోత్తం మాట్లాడుతూ జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలోని ట్రెడెంట్ చక్కర కార్మాగార యాజమాన్యం రైతులకు చెల్లించాల్సిన 13 కోట్ల చెరుకు బకాయిలను రైతులకు ప్రభుత్వం ఎందుకు ఇప్పించడం లేదని ప్రశ్నించారు. కర్మాగాయ యాజమాన్యంతో ప్రభుత్వం కుమ్మక్కయినందునే రైతులకు కష్టాలను పట్టించుకోవడం లేదని అనుమానం వ్యక్తం చేశారు. కర్మాగారంలో 10 లక్షల టన్నుల చెరుకును గానుగాడించాల్సి ఉండగా కేవలం 2లక్షల టన్నుల చెరుకును మాత్రమే గానుగాడించి చేతులు దులుపుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. కర్మాగారానికి రైతులు చెరుకును తొలి 6 మాసాలు గడుస్తున్నా రైతులకు చెరుకు బిల్లులు అందించకపోవడం ఏమిటని, రైతుల కష్టాలు పట్టించుకోని ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా చాటుకోవడం విచారకరమని దుయ్యబట్టారు. ఇటీవల కురిసిన అకాల వర్సాలకు పంట నష్టపరిహారం అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం నేటి వరకు జహీరాబాద్ ప్రాంత రైతులకు పరిహారం అందించేలేదని గుర్తు చేశారు. రైతులకు అవసరమైన విత్తనాలను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు మొయినుద్దీన్, కాంగ్రెస్ నాయకులు నాగిశెట్టి, ముల్తానన, శ్రీకాంత్, యండి యూసుఫ్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

మల్లన్న ఆలయ ఆదాయం రూ. కోటిపైనే

కొమురవెల్లి, మే 25, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయ 59 రోజుల హుండీ లెక్కింపు గురువారం అలయ అవరణలో చేపట్టారు. 59 రోజులకు గానూ రూ.1,05,83,558 అదాయం వచ్చింది. అలాగే 68 గ్రాముల బంగారం, 11.100 గ్రాముల వెండి, బియ్యం 1800కిలోలు, విదేశీ నోట్లు 27 వచ్చాయి. కార్యక్రమంలో ఈవో బాలాజీ, ఏఈవోలు అంజయయ్య, శ్రీనివాస్, అలయ కమిటీ చైర్మన్ బిక్షపతి, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ధర్మకర్త సౌజన్యరెడ్డి , రఘువీరారెడ్డి, బుబ్చిరెడ్డి, గిరిధర్, అలయ ఒగ్గు పూజారులు, అర్చకులు, సిబ్బంది, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని నిషేదిద్దాం

కొమురవెల్లి, మే 25, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు దేవాలయంలో ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు అలయ కమిటీ చైర్మన్ గీస బిక్షపతి, ఈవో బాలాజీలు తెలిపారు. ప్లాస్టిక్ కవర్ల నిషేధంలో భాగంగా గురువారం స్వామి వారి అలయంలో ప్లాస్టిక్ రహిత కవర్లలో లడ్డు, పులిహోర, సిరా ప్రసాదాలను భక్తులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. ప్లాస్టిక్ కవర్లను వినియోగించడం వలన అనారోగ్యాల పాలవుతామన్నారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కొమురవెల్లి మల్లన్న సన్నిధిలో ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించి ఇతరులకు అదర్శంగా నిలుద్దామన్నారు. కార్ యక్రమంలో ధర్మకర్త కందుకూరి సిద్దిలింగం తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

రామాయంపేట, మే, 25, ప్రభాతవార్త : వివిధ కారణాలతో గురువారం నాడు రామాయంపేట పట్టణంలో మృతి చెందిన నిరుపేద కుటుంబాల సభ్యులకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకి వెళ్తే రామాయంపేట అంబేద్కర్ కాలనీలో కుందెన లక్ష్మి అనే మహిళ మృతిచెందగా విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి వారి కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం కింద రూ. 5వేల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. రామాయంపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతల యాదగిరి ద్వారా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరం కుమార్, ఓబీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రొయ్యల హరిప్రసాద్, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు గావు భాస్కర్, కార్యదర్శి గుడెపు చందు, సంఘం నాయకులు కుందెన సత్తయ్య, కుందెన బిక్షపతి, టంకరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో.....

రామాయంపేట పట్టణంలో ఆరో వార్డులో నిన్న రాత్రి ఊర నారాయణ మరణించిన సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, స్థానిక కౌన్సిలర్ దేమె యాదగిరి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందించారు. వీరి వెంట మ్యాతరి కిషన్, చాకలి వెంకటి, సత్యంతో పాటు కుల సంఘ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సన్మానించి మెమోంటో అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

విద్యార్థులు కష్టపడి చదివితే మంచి భవిష్యత్

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, మే 23 ప్రభాతవార్త: విద్యార్థులు పదవ తరగతిలో కష్టపడి చదవి మంచి ఉత్తీర్ణత సాధిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో పదవ తరగతిలో పది జీపీఏ సాధించిన విద్యార్థులను ఆయన ఘనంగా సన్మానించి మెమోంటోలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లా మూడో స్థానంలో ఉండగా నారాయణఖేడ్ తాలుకా డివిజన్ టాప్‌వన్‌లో ఉండటం అద్భుతమైన విజయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ రుబీనా నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, ఎంపీపీ తనయులు రమేష్‌చౌహాన్, ఆయా మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఆయా మండలాల ఎంఈఒలు, ఆయా గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఆయా మండలాల పార్టీ నాయకులు, రవీందర్‌నాయక్, అంజాగౌడ్, నగేష్, నారాయణఖేడ్ నియోజకవర్గ ఉపాద్యాయులు, విద్యార్థిని పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

మిరుదొడ్డి, మే 25, ప్రభాతవార్త : మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మొగుళ్ల ఐలయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదారాబాద్ లోని కిమ్స్ అసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు గురువారం అసుపత్రిలో పరామర్శించి అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఐలయ్యకు మెరుగైన వైద్య అందించాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మొగుళ్ల మల్లేశం ఉన్నారు.

పోలీసుల అదుపులో నాటుసార వ్యాపారి

జహీరాబాద్, మే 25, ప్రభాతవార్త: ప్రభుత్వం నిషేధించిన నాటు సారను అక్రమంగా అముతున్న వ్యక్తిని చిరాగ్‌పల్లి పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఎస్ఐ ఎం.కాశీనాథ్ కథనం ప్రకారం... పోలీసు ఠాణా పరిధిలోని జంగార్ బొలి తండాలో నాటు సారను అమ్ముతున్నట్లు తెలుసుకుని తండాకు వెళ్లి పరిశీలిచంగా రాథోడ్ అనిల్‌కుమార్ (33)ను అదుపులోకి తీసుకుని విచారించగా కర్ణాటక రాష్ట్రం నుంచి తక్కువ ధరకు నాటుసారను కొనుగోలు చేసి సాయంత్రం తన ఇంటి దగ్గర ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నట్లు అనిల్‌కుమార్ తెలిపాడన్నారు. అనిల్‌కుమార్ నుంచి మూడు ప్లాస్టికన బాటిల్‌లలో 5 లీటర్ల నాగుసారాను స్వాధీనం చేసుకుని సుమోటోగా కేసు నమోదు చేసి అనిల్‌కుమార్‌ను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు.

రూ. 2 లక్షల ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే

టేక్మాల్, మే 25 ప్రభాతవార్త: ప్రజా క్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. గురువారం టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి గ్రామానికి కోడపాక కిషన్ ఇటివల రోడ్డు ప్రమాదంలో గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ స్పందించి బాధిత కుటుబానికి రూ.2 లక్షల ఎల్ఓసీని ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆయన తల్లి పెంటమ్మకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉంటూ నియోజక వర్గ ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటు వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో టేక్మాల్ మండల పార్టీ ప్రధాన కారద్యర్శి అవినాష్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఈశ్వరప్ప,రాజేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు విఠల్, గ్రామ రైతు సమన్వయకమిటీ అధ్యక్షులు శాభొద్దిన్, సహకార సంఘ సభ్యులు రవిశంకర్‌లున్నారు.

ఆర్‌పిఎల్ ఫైనల్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు

బహుమతులు అందజేయనున్న ఎమ్మెల్యే

రామాయంపేట, మే, 25, ప్రభాతవార్త : వారం రోజులుగా జరుగుతున్న రామాయంపేట ప్రీమియర్ లీగ్ ఫైనల్‌కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు బసన్నపల్లి మల్లేశం, రాగి ఉమామహేష్‌లు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఐపీఎల్ తరహాలో అట్టహాసంగా పోటీలు జరుగుతున్నాయని వారు తెలిపారు. ఆటగాళ్ల వేలం కార్యక్రమం తరహాలో ఫైనల్ కార్యక్రమానికి హాజరయ్యే వారి కోసం సుమారు 500 మందికి భోజనం ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమానికి రామాయంపేట పట్టణ, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆర్‌కె. మల్లేశం, సుభాస్ రాథోడ్, రాంకీ, చిన్నా, వంశీతో పాటు పలువురు ఉన్నారు.

నిరాధార ఆరోపణలు చేస్తే సహించేదిలేదు

బిఆర్ఎస్ పార్టీ నాయకులు

సంగారెడ్డి మున్సిపాలిటీ మే 25,ప్రభాతవార్త: నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకునేదిలేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులను హెచ్చరించారు. గురువారం సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ ప్రధానకార్యాదర్శి నర్సింలు మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా లేకపోయినప్పటికి, ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడు కృషి చేస్తున్న రాష్ట్ర చేనేత అబివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్ పై నిరాదార ఆరోపణలు చేయడం సరైంది కాదని, నిరాదర ఆరోపణలు చేస్తే ఊరుకూనేదిలేదని హెచ్చరించారు. కౌన్సిలర్ నాని(శ్రీకాంత్) మాట్లాడుతూ మున్సిపల్ సమావేశంలో కాంగ్రేస్ కౌన్సిలర్ షఫీ తనపై కుర్చి ఎత్తాడని, బూతూమాటలు తిట్టడంతో ఆయన పై చర్యల నిమిత్తం పోలీస్‌స్టేషన్ పిర్యాదు చేశానని, ఇందులో చింతప్రభాకర్ ప్రమేయంలేదని అన్నారు. ఇది తన వ్యక్తిగతమన్నారు. ఇందులోని చింతా ప్రభాకర్‌ను లాగడం సరైందికాదని అన్నారు. మరో కౌన్సిలర్ సమీ మాట్లాడుతూ సంగారెడ్డి మున్సిపల్‌లోని అన్ని వార్డులలో సమానంగా అభివృద్ధికి కృషి చేస్తున్న చింతా ప్రభాకర్‌పై నిరాదరమై ఆరోపణలు చేయడం సరైందికాదని అన్నారు. తమ వార్డులకంటే కాంగ్రేస్ కౌన్సిలర్లు వార్డులలో అధిక నిధులు ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. సంగా రెడ్డి సంబంధంలేని నాయకులు సంగారెడ్డిలో రాజకీయాలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తు న్నారని అన్నారు. మైనార్టీలకు చింతప్రభాకర్ చేసి నన్ని పనులు, ఇతర నాయకులు చేయలేరని గుర్తు చేశారు.

మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

ఘనంగా బోరంచ పోచమ్మ జాతర ఉత్సవాలు

మనూర్, మే 25, ప్రభాతవార్త: మండలంలోని బోరంచ గ్రామంలో నల్ల పోచమ్మతల్లి జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనాసాగుతున్నాయి. నల్లపోచమ్మ ఆలయంలో ప్రతి గురువారం ఏడు వారాల జాతర ఉత్సవాలు కొనసాగుతున్న విషయం పాఠకులకు విధితమే. 7వారాల జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం 5వ వారం జాతర ఉత్సవాలకు రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పిల్లాపాపలతో చేరుకోవడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ఆలయానికిచేరుకుని అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్దు స్వామి, నాగయ్యస్వామి, శ్రీకాంత్‌రెడ్డి రమేష్‌రెడ్డ, శేఖర్‌లు ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ లక్ష్మణ్ తన సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

27న మనూర్‌లో దివ్యాంగులకు బస్‌పాస్ మేళ

మనూర్, మే 25, ప్రభాతవార్త: ఈ నెల 27వ తేదీన మండల కేంద్రంలోని ఇందిరాక్రాంతి పథకం కార్యాలయంలో దివ్యాంగులకు బస్ పాస్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నారాయణఖేడ్ ఆర్టీసి డిపో మేనేజర్ మల్లేశయ్య, ఐకెపి ఎంపియ వంశీకృష్ణలు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు మేళా కొనసాగుతుందన్నారు. దివ్యాంగులు సదరం సర్టిఫికెట్లు, ఆదర్ కార్డు జిరాక్స్, ఒక పాస్‌పోర్ట్ ఫోటో, రూ. 50 మేళాకు చేరుకుని బస్‌పాస్‌ను అందుకోవాలని పేర్కొన్నారు. దివ్యాంగులు మేళాకు రాలేనిపరిస్థితి ఉంటే ఇతరులతో పత్రాలు పంపితే బస్‌పాస్ అందుకునే అవకాశం ఉంటుందన్నారు. దివ్యాంగులకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్ (9494093486), పిఆర్ఓ పాండు (9441071134/ 7382830800) అను సంప్రదించాలని వారు సూచించారు.

వైదిక పాఠశాలలో ప్రవేశాలు ప్రారంభం

ఝరాసంగం, మే 25, ప్రభాతవార్త: మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమంలో శ్రీ దత్తగిరి మహారాజన వైదిక పాఠశాలలో ప్రవేశాలకు ఆరంభం పలికినట్లు వైదిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు డాక్టర్ సిద్దేశ్వర స్వామి పేర్కొన్నారు. వైదిక పాఠశాలలో ప్రతి సంవత్సరం 25 నుంచి 30 మంది విద్యార్థులను చేర్చుకుంటున్నామని సిద్దేశ్వర స్వామి పేర్కొన్నారు. ప్రస్తుతం వైదిక పాఠశాలలో 100 మంది విద్యార్థులు వేద విద్యను అందుకుంటున్నారన్నారు. 2023-24 సంవత్సరానికి అర్చక, వర ప్రవేశ కోర్సుల ప్రవేశాల కోసం ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. 7వ తరగతి ఉత్తీర్ణులైన 15 సంవత్సరాల లోపు వయసు ఉండి, తెలుగు రాయడం, చదవడం వచ్చిన వారు కులాలకు అతీతంగా పాఠశాలలో చేరేందుకు అర్హులన్నారు. ప్రవేశాల కొరకు ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులు జూన్ మొదటి వారంలో మౌఖిక పరీక్ష నిర్వహిస్తామన్నారు. పాఠశాలలో చేరిన విద